

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 27, ఏప్రిల్ 2025

4 పేజీలు









# జయహో భారత్..

**పహల్గమా మారణహోమాన్ని నిరసిస్తూ..**

**మదనపల్లిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన..**

**సొసైటీ కాలనీ పార్క్ నుండి, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా.. కదిరి రోడ్డు, మల్లికార్జున సర్కిల్, బెంగళూరు బస్టాండ్..**

**మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ..**

**కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి..**

**బిజెపి నాయకులు బండి ఆనంద్, భగవాన్, జర్మనీ రాజు..**

**పులి నరేంద రెడ్డి, బిజెపి అధ్యక్షులు వెంకటరమణారెడ్డి..**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్రబాబు..**

**స్కూల్ కరస్పాండెంట్లు కామకోటి ప్రసాద్ రావు, శ్రీనివాసులు..**

**మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు..**

మదనపల్లి, ఏప్రిల్ 27,మనం న్యూస్: పాకిస్తాన్ పుష్కరుల చేతిలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తూ జయహో భారత్ అంటూ మదనపల్లిలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గామ్ లో పాకిస్తాన్ తీవ్రవాదుల చేతిలో మృతి చెందిన 28 మంది హిందువులను స్మరిస్తూ శనివారం రాత్రి కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని సొసైటీ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్ నుండి కదిరి రోడ్డు, మల్లికార్జున సర్కిల్, బెంగళూరు బస్టాండ్, పటేల్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని భరతమాత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ర్యాలీలో పాల్గొన్న హిందువులు, అఖిలపక్షం రాజకీయ పార్టీ నాయకులు, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, ముస్లిం సోదరులు, మాజీ సైనికులు ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ పటం నుండి తొలగించేలా భారతదేశ ఆర్మీ దాడులు చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటే మేమంతా అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశానికి తగిన బుద్ధి చెప్పాలని గళం విప్పారు. మినీ స్విట్జర్ ల్యాండ్ గా ప్రసిద్ధి చెందిన కాశ్మీర్లోని పహల్ గామా పర్యాటక కేంద్రంలో విహారయాత్రకు వెళ్లిన 28 మంది హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అతి దారుణంగా చంపడం బాధాకరమని ర్యాలీలో పాల్గొన్న నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముష్కరులు హిందువులను టార్గెట్ పెడుతూ దారుణంగా చంపి వేశారని ఆవేదన చెందారు. విహారయాత్రకు వెళ్లి కుటుంబీకులతో సరదాగా గడుపుతున్న వారిని టార్గెట్ చేస్తూ చంపడం బాధాకరమన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్కరిని కన్నీరును పట్టించే విధంగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తపరిచారు. భారతదేశం శాంతిని కోరుకుంటున్నదని, కానీ పాకిస్తాన్ విధ్వంసాన్ని కోరుకుంటుందని మండిపడ్డారు. ఆర్థికంగానూ, ఆహార కొరతతో నాన ఇబ్బందులు పడుతున్న పాకిస్తాన్ దేశస్థులకు ఇండియా నుండి వెళ్లే సింధు నది పరివాహ జలాలను ఆపివేస్తే ఆ దేశం ఎడారి కావడం ఖాయం అన్నారు. పహల్గామ్ లో జరిగిన మారణ హోమాన్ని గుర్తిస్తూ ఇప్పుడు భారత ప్రభుత్వం సింధు నది జలాలను ఆపివేయడం సంతోషమన్నారు. మరోసారి భారతదేశం పై దాడి చేయాలంటే భయపడేలా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై ఏ నిర్ణయం తీసుకున్న అందుకు భారతీయులంతా మద్దతు ఇస్తారని వెల్లడించారు. మోడీ వెంట 150 కోట్ల మంది భారతీయులు ఉన్నారని సగర్వంగా చెప్పుకొచ్చారు. ఆర్మీ, నావి, ఎయిర్ ఫోర్స్ పరంగా ఎంతో బలంగా ఉన్న భారతదేశం ఒక్కరోజులోనే పాకిస్తాన్ దేశాన్ని అంతం చేయగలిగే శక్తి ఉందని గర్వంగా చెప్పుకున్నారు. ఈ ర్యాలీలో జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్రబాబు, బిజెపి నాయకులు బండి ఆనంద్, భగవాన్, జర్మనీ రాజు, పులి నరేంద్ర రెడ్డి, డి. ఆర్ నరేంద్ర, బిజెపి రూరల్ పార్టీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, జనసేన పార్టీ మహిళా నాయకురాలు దారం అనిత, ఎయిర్టెల్ సుధాకర్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్లు కామకోటి ప్రసాద్ రావు, విద్యోదయ శ్రీనివాసులు, జనసేన పార్టీ నేత బండి మనోహర్, పునీత్, సాయి శేఖర్ రెడ్డి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, కంచర్ల చింటూ, మాజీ సైనికులు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేక తప్పుడు రాతలు!...

# ఓ పత్రిక ప్రకటన పై పరువు నష్టం దావాకు వెళ్తాం

**ఎక్కడా కూడా ఎమ్మెల్యే పాత్ర లేదు. తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి**

తిరుపతి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) తిరుపతి రూరల్ (మండలం) తిరుచానూరు గ్రామపంచాయతీలో మా తాత ముత్తాతల నుండి తిరుచానూరు గ్రామ లెక్క దాఖలా సర్వేనెంబర్ 334/12 నందు 20 సెంట్లు మరియు సర్వే నం. 333/3 నందు 20 సెంట్లు భూమి తో కలిసి ఇతర భూములను మా తండ్రిగారైన మణికి వారసత్వ రీత్యా సంక్రమించి మా తండ్రి పేరున ఐడిటి పట్టా ఎస్. ఆర్. నెంబర్ 203/85 తేదీ: 31.12.1985 తేదీన మంజూరు కాబడి అప్పటినుండి మా తండ్రి స్వాధీ అనుభవంలో ఉంటూ మా తండ్రి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. అందుకు సంబంధించి మా నాన్న పేరున ఉన్న అన్ని రెవెన్యూ రికార్డులు ఇందు వెంట పొందుపరిచి ఉన్నాను, కానీ తిరుపతి తాతా నగర్ కు చెందిన ఎం.కృష్ణారెడ్డి కుమారుడైన ఎం.వెంకటరమణారెడ్డి అను అతను పై పేర్కొన్న సర్వే నెంబర్ లోని మా యొక్క ఆస్తిని కాజేయాలనే దురుద్దేశంతో తప్పుడు పత్రాలు సృష్టించి దాని ఆధారంగా నా తండ్రిని బెదిరించారు, వాస్తవము ఏమనగా పై పేర్కొన్న ఆస్తి మా తండ్రి స్వాధీనంభంలో ఉన్నది సదరు వెంకటరమణారెడ్డి దౌర్జన్యమునకు భయపడి మా తండ్రి అతనిపై 2014 వ సంవత్సరము నందు తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు ఓ. ఎస్. నెంబర్ 131/2014 అను ఒక డిక్లరేషన్ మరియు పర్మనెంట్ ఇంజక్షన్ ధావ ను వేసి



ఆ దావ వాదోపవాద అనంతరం 18 సెప్టెంబర్ 2020 వ తారీకు మా నాన్నకి అనుకూలంగా డిగ్రీ మరియు జడ్జిమెంట్ పొంది ఉన్నాము. మరియు దీనిపై ఎటువంటి అప్పీల్ కానీ ఏ కోర్టు నందు ఇప్పటివరకు పెండింగ్లో లేదు. కానీ ఈ పైన పేర్కొన్న వెంకటరమణారెడ్డి, శేషారెడ్డి మరియు అతని అనుచరులు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా మా తండ్రి ఆస్తి హక్కులను భంగం కలిగిస్తూ చంపుతామని బెదిరిస్తున్నారు. మా స్థలమును అభివృద్ధి పరచుకొనుటకు గాను మేము మా స్థలము యందు మట్టిని తోలుతుండగా అడ్డంకులు సృష్టించి,నా హంగామా మరియు రభస చేశారు. అందు విషయమై మా తండ్రి వారి దౌర్జన్యములను తిరుచానూరు పోలీసులు దృష్టికి తీసుకొని పోగా అది గమనించి శేషారెడ్డి మరియు వెంకటరమణారెడ్డిలు వాస్తవానికి

వారికి ఎటువంటి హక్కు లేనప్పటికీ ఓ పత్రిక ముఖంగా తప్పుడు రాతలు రాయిస్తున్నారు.వాస్తవం ఏమిటి అని తెలుసుకోకుండా నా యొక్క రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది రాజకీయ విరోధులతో కలిసి ఉదేశపూర్వకంగా తప్పుడు రాతలు రాసిన ఓ పత్రిక మీద పరువు నష్టం దావా వేయడానికి నేను, మా కుటుంబ సభ్యులు సన్నద్ధమవుతున్నాము. ఇందులో నా రాజకీయ గురువు అయినటువంటి చంద్రగిరి ఎమ్మెల్యే నానికి ఎటువంటి సంబంధం లేదు. ఈ యొక్క ఆస్తి వివాదం నాది మరియు నా కుటుంబ సభ్యులకి సంబంధించినది. మేము దీనిపై 2014వ సంవత్సరం నుంచి ఇప్పటిదాకా అంటే సుమారు గత పది సంవత్సరాలుగా దీనిపై పోరాడుతూనే ఉన్నాము. ఈ వాస్తవాన్ని తెలుసుకోకుండా ఎమ్మెల్యే నాని పేరుతో బరితెగింపు అని రాసిన ఓ పత్రిక పై మరియు దీని వెనకాల ఉన్నటువంటి కృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి మరియు అతని కుమారుడైన శేషారెడ్డి, వీరుకు సహకరిస్తున్నటువంటి నా రాజకీయ విరోధులపై మేము తగు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పత్రిక ముఖంగా తెలియజేశారు.

# ఏ బి హెల్పింగ్ హాండ్స్ సేవలు ఎంతో అభినందనీయం..

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

**ఏ బి హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

ఎస్ఆర్ పురం ఏప్రిల్ 27 (మనం న్యూస్)... ఏ బి హెల్పింగ్ హాండ్స్ సేవలు ఎంతో అభినందినీయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శనివారం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ జంక్షన్ లో ఎన్నారై డాక్టర్ భాస్కర్ రెడ్డి చందన దంపతులు ఏ బి హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన చలివేంద్రం ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎస్ ఆర్ పురం మండలంలో ఆటిజం వ్యాధితో పుట్టిన పిల్లలకు ఏ బి హెల్పింగ్ హాండ్స్ ద్వారా ఒక బియ్యం బస్తా 20 రకాల హొామ్ నీడ్స్ అందించడం ఎంతో గర్వించదగ్గ విషయం.. ఎస్ఆర్ పురంమండలంలో 10 కుటుంబాలలో పేదరికంలో ఉన్న పిల్లలను గుర్తించి వారికి సేవ చేయడం ఏబి హెల్పింగ్ హాండ్స్ సేవలను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు టిడిపి జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు సాఫ్ట్వేర్ సేతు రెడ్డి టిడిపి యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు సూరి రెడ్డి సురేష్ ఉదయ్ కుమార్ మైనారిటీ నాయకుడు మాబు భాష మోహన్ నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి హయాంలో నూతన మద్యం పాలసీ పేరుతో ఆర్థిక అవకతవకలు

**మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**



శాంతిపురం మండలం ఏప్రిల్ 26 మనం న్యూస్: సక్రమంగా అమలవుతున్న మద్యం అమ్మకాల్లో గత ప్రభుత్వం హయాంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటుగా,ప్రభుత్వ ఆదాయం కూడా భారీగా కోల్పోయిందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-2024 మధ్యకాలంలో పాలసీ మార్పు పేరుతో జరిగిన అక్రమాల కారణంగా రెవిన్యూ నష్టం, మద్యం ఆధారిత నేరాలు పేదలపై ఆర్థిక భారంతో పాటుగా కార్పొరేషన్ పై తీవ్రమైన నేరాభియోగాలు వచ్చాయన్నారు.ఎన్నికల హామీలకు తూట్లు పొడచి అధికారంలోకి వచ్చాక మద్యం దుకాణాలు తగ్గించి కేవలం ఫైవ్ స్టార్ హొటల్ కే పరిమితం చేస్తామని హామీ ఇచ్చారు. తొలత రాష్ట్రంలో4380 మద్యం దుకాణాలు ఉండగా,2934 దుకాణాలకు తగ్గించారు.2020 సంవత్సరంలో కరోనా సమయంలో మద్యం దుకాణాలు సంఖ్యను 3392 కు పెంచడంతోపాటుగా ఏపీ టీడీసీ కింద మరో 458 మద్యం దుకాణాలను కేటాయించారు. మరోవైపు బార్లను కూడా యథాతథ స్థితిలో కొనసాగించి ఎన్నికల హామీకి తూట్లు పొడిచారు.అవకతవకల వెలికితీతే లక్ష్యంగా సిఐడి విచారణ చేపట్టి గత ఐదు సంవత్సరాల పాటు మద్యం వ్యాపారంలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదులు వెలువత్తాయి.దీంతో 2024 సెప్టెంబర్ 9న ఎక్సైజ్ శాఖలోని సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి ఆర్డర్ పర్ సప్లై వ్యవస్థలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చడం జరిగింది. ముఖ్యంగా సాఫ్ట్ వెర్ ఆధారిత ఆర్డర్ సప్లై విధానాన్ని రద్దుచేసి మాన్యువల్ విధానం అమలు చేయడం ద్వారా తెర లేపారని విమర్శించారు.ప్రజాదారణ కలిగిన జాతీయ అంతర్జాతీయ మద్యం బ్రాండ్లకు ఆర్డర్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం ద్వారా మార్కెట్ నుండి వైదొలిగేలా చేశారు. కావలసిన బ్రాండ్లను మాత్రమే అనుమతించి వాటికే ఎక్కువ ఆర్డర్లు వచ్చేలా చేశారని ఆరోపించారు.



## టైలరింగ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్..


ఎస్ఆర్ పురం ఏప్రిల్ 27( మనం న్యూస్) ఎస్ఆర్ పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మోహన్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ చేతుల మీదుగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే కూటమి ప్రభుత్వం లక్ష్మమ్మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, ఎమ్మార్వో లోకనాథం పెళ్లై, ఏపీవో రోజా, ఏటీఎం లలిత, మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి గుండయ్య, జీవన్ రెడ్డి, మెదవాడ ఢిల్లీ, అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు

శ్రీకాళహస్తి. ఏప్రిల్ 26, మనం న్యూస్ , కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గ) అధ్యక్షతన విజయవాడ %ూ%1 కన్వెన్షన్ సెంటర్ నందు పిసిసి కార్యవర్గం, జిల్లా అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ యొక్క పునర్నిర్మాణం లో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు ఏ విధంగా చేరువ చేయాలి అని మరియు నేడు భారతదేశంలో ప్రతిరోజు భారత రాజ్యాంగం కూని జరుగుతుందని నేడు అమిత్ షా రాజ్యాంగం నడుస్తోందని ప్రజలకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను తెలియజేసే భారత రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గోపాల్ రెడ్డి, తిరుపతి సిటీ అధ్యక్షులు చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వేసవిలో మదనపల్లె ప్రజలకు కనువిందుగా జలకన్య ఎగ్జిబిషన్

**ప్రత్యేక ఆకర్షణగా వివిధ ంరాష్ట్రాల కళారూపాలు, చిత్రాలు**

**చిన్నారులను అలరించనున్న జలకన్యలు....**

మదనపల్లి, ఏప్రిల్ 26,మనం. న్యూస్: అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం,కదిరి రోడ్, టిప్పుసుల్తాన్ గ్రౌండ్ నందు అంతర్జాతీయ స్థాయి జలకన్య ఎగ్జిబిషన్ వేసవిలో ప్రజలకు ప్రత్యేక అనుభూతులని పంచుతోంది. ఈ సందర్భంగా శనివారం ఎగ్జిబిషన్ యజమానులు అంజూమ్ ఖాన్, శ్రీనివాస్, మేనేజర్ నారాయణ స్వామి మాట్లాడుతూ మార్చి 30న ప్రారంభమైన ఎగ్జిబిషనుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా ఫిష్ అక్వేరియం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. అదేవిధంగా పెద్దలకు, పిల్లలకు ఆహ్లాదకరమైన అనేక రకాల రైడ్లు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కళారూపాలు, కళాకృతులు, చిత్రాలు మరియు తినుబండారాలు, ప్రదర్శనలు ఉన్నాయన్నారు. అన్ని వయస్సుల ప్రజలు ఈ ప్రత్యేకమైన కార్యక్రమంలో పాల్గొని ఆస్వాదించ వచ్చునన్నారు.జలకన్య ఎగ్జిబిషన్ మరో 43 రోజుల పాటు కొనసాగుతుందని మరిన్ని ప్రత్యేక ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహించ బడుతాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలలో ఆనందాన్ని నింపడమే తమ లక్ష్యమన్నారు. మదనపల్లె నియోజకవర్గం ప్రజలు జలకన్య ఎగ్జిబిషన్ సందర్శించి ప్రదర్శనలను ఆస్వాదించాలని కోరారు.



స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాణి ప్రారంభించిన స్థానిక ఎంఎల్ఏ,రాష్ట్ర ప్రభుత్వ విప్ వి.ఏం.థామస్.

## పశు పోషకులకు మార్గదర్శకులుగా,
# మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా పశువైద్యుల కీలకపాత్ర

**ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి**





(చిత్తూరు, ఏప్రిల్ 26 మనం న్యూస్): పశు పోషకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా జీవ వైవిద్యంలో కీలకపాత్ర పోషించే పశు వైద్యుల సేవలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. యం. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం చిత్తూరు నందు గల పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయములో ప్రపంచ పశువైద్య దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి హాజరు కాగా జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్ మరియు సహాయ సంచాలకులు డా. సి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. మానవాళికి ప్రత్యకంగానే ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని జరుపుతున్నారనన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన పలువురు విశ్రాంత ఉద్యోగులు మరియు అధికారులు హాజరై తాము సిబ్బందిగా ఉన్నప్పుడు విధి నిర్వహణలో తమ అనుభవాలను, తమ పాత జ్ఞాపకాలను ప్రస్తుత సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు పదవీ విరమణ పొందిన విశ్రాంత చిత్తూరు సంయుక్త సంచాలకులు డా. యం. ప్రభాకర్, సి.డి.వో డా. వై. ఉపేంద్ర వర్మ, ఎ.డి.డి.యల్ డా. జి. పద్మావతి, పశు పోషకులు డా. మదుసూదన రెడ్డి, పలువురు పశుపోషకులు, బాలాజీ హేచరీస్ నిర్వాహకులు శ్రీ ప్రణీత్ కుమార్, నెక్ సంస్థ విశ్రాంత చైర్మన్ రమేష్ బాబు, నెక్ సంస్థ ప్రస్తుత చైర్మన్ బి. శ్రీనివాసులు నాయుడు, వెటర్నరీ ఫార్మా రంగానికి ప్రతినిధులుగా డా. రాంప్రసాద్, యంఎస్డీ అనిమల్ హెల్త్ తరపున, విర్బాక్ అనిమల్ హెల్త్ తరపున యం.తిరుపతి రెడ్డి, ఇన్టాస్ ఫెర్టీ లైఫ్ డివిజన్ తరపున యం. ఒబయ్య, డాక్టర్స్ పెట్ ఫార్మా లైఫ్ సైన్సెస్ నెల్లూరు వారి తరపున రెడ్డి బాబు, శ్రీ పద్మజ లెబోరేటరిస్ విజయవాడ వారి తరపున డా. కె. దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే విద్యార్థులకు
# సంస్కారం జ్ఞానం భగవద్గీత పఠనం పారాయణం అలవర్చాలి.

**స్వామి శ్రీ కృష్ణానంద వెల్లడి.**





పీలేరు ఏప్రిల్ 26 మనం న్యూస్: చిన్నతనం నుండి విద్యార్థులకు భగవద్గీతను పారాయణం పఠనం ఆటల పోటీలు డ్రాయింగ్ ధ్యానము సంగీతము పజిల్స్ లాంటి వాటిపై దృష్టి పెడితే మేదస్సు పెరుగుతుందని శుక్రవారం పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం సదుం రోడ్డు లో శ్రీ సర్వోదయ విజ్ఞాన క్షేత్రంలో ఈనెల 25 నుండి మే 1 వరకు జరిగే విద్యార్థులకు వేసవి శిబిరంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని చివరి రోజు మాతృమూర్తికి పాదాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. రోజు విద్యార్థులకు అల్పాహారం స్నాక్స్ తో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని ప్రశాంతమైన వాతావరణంలో సుశిక్షితమైన చిన్మయ మిషన్ మాతాజీ చే నిర్వహించడం జరుగుతుందని సుమారు వందమంది పీలేరు పులిచెర్ల చిన్నగొట్టిగల్లు రొంపిచర్ల, మండలాల నుండి విద్యార్థులు ఈ వేసవిశిబిరంలో పాల్గొంటున్నారని స్వామి శ్రీకృష్ణనంద అన్నారు. ఈ శిబిరానికి కార్యనిర్వహకులు ఏకాంబరం రెడ్డి, వెంకటనాథ్ గుప్తా మల్లికార్జునగుప్తా, హరి, ప్రసాద ,శ్రీనివాసరెడ్డి గోవిందరెడ్డి, సిద్ధరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో
# చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయండి

**రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.**

**నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు.**




రాయచోటి ఏప్రిల్ 26 మనం న్యూస్ పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ.ఇ.జి.అశోక్ కుమార్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు పోలీస్ అధికారులను ఆదేశించారు శనివారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు దర్యాప్తులో నాణ్యత పెంచాలని శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు దొంగతనాలు ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు రక్షక్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు

సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలన్నారు మహిళలు బాలికలు బలహీన వర్గాలపై జరిగే నేరాల పట్ల మరింత సున్నితంగా వ్యవహరించాలని వారికి భరోసా కల్పించాలని తెలిపారు సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు పోలీసు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ శ్రీ.మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపియస్ సీఐలు ఎస్ఐ లు పాల్గొన్నారు

# మీ కుటుంబాన్ని ఆదుకొనే ఆపద్బాంధవుడుగా పవన్ కళ్యాణ్ ఉన్నారు

**జెఎస్పి ఇన్చార్జ్ దేవర మనోహర్**

**డిప్యూటీ సీఎం.....మృతుడు సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడి**

**పవన్ కళ్యాణ్ అంటేనే ఒక భరోసా.. ఒక భద్రత... జెఎస్పీ మండల కన్వీనర్ దూది జస్వంత్**





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26 మనం న్యూస్:మీ కుటుంబానికి అండగా నిలిచే ఆపద్బాంధవుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉన్నారని ఆయనే ఆదుకుంటాడని జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఏనుగు బారిన పడి మృతి చెందిన దాసరి గూడెం సిద్దయ్య, అతని కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 10 లక్షలు ఎక్స్గ్రేషియాను ప్రకటించడం హర్షనియమని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు . శుక్రవారం రాత్రి చిట్టేచర్ల పంచాయతీ భోగేవాండ్లపల్లి సమీప ప్రాంతంలో ఉన్న వరి పంట పొలాలను ఏనుగు ధ్వంసం చేసింది. ఆ సమయంలో కొంతమంది యువకులతో కలసి ఏనుగును అడవుల్లోకి మళ్లించే దిశగా అరుపులుతో కూడిన కేకలు వేయడంతో పారిపోవడానికి ప్రయత్నించిన ఏనుగు బహు కోపోద్రేకానికి గురై యువతపై తిరగబడడంతో యువకులు పరుగులు తీశారు. ఆ సమయంలో వారితో కూడా ఉన్న మృతుడు సిద్దయ్య ఏనుగు భారి నుంచి తనను తాను కాపాడుకో లేకపోయాడు.అడ్డగించిన ఏనుగు ఘింకరించి తన తొండంతో సిద్దయ్యను పైకెత్తి విసిరి నేలకు బాధడంతో సిద్దయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా దుమారని లేపింది. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం మృతిచెందన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషయాను ప్రకటిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దూది జస్వంత్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంటేనే ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒక భద్రత ఒక భరోసా అన్నారు. కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే పవన్ కళ్యాణ్ జనం కోసం పనిచేస్తున్న సేనాదిపతి అని ఆయన పై ప్రశంస జల్లులు కురుపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వెల్లువెత్తిన అభినందనలు.. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న చిట్టేచర్ల పంచాయతీ దాసరిగూడెంకు చెందిన సిద్దయ్య, ఏనుగు దాడిలో మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో నష్టపోకుండా ఉండే విధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం హర్షినీయమని యడంవారిపల్లి కి చెందిన అమెరికా ఎన్ ఆర్ ఐ వాసు,మండల అధ్యక్షుడు దూది జస్వంత్ పార్టీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినోద్,నాయకులు రూపేష్,లోశెట్టి రాజశేఖర్, జయశంకర్,గురు, సతీష్,సాయి, కేశవమూర్తి, మురళి ఉగ్రహారం మని తో పాటు పలువురు ప్రముఖులు తమ అభినందనలతో హర్షం వ్యక్తంచేశారు.

# ములకలచెరువు మండలంలో విషాదం చోటుచేసుకుంది



పాత మొలకలచెరువు పెద్ద చెరువులో ఈతకు వెళ్లి నలుగురు మృతి మొలకలచెరువు పెద్దచెరువు వద్ద తల్లిదండ్రులతో కలిసి బట్టలు ఉతకడానికి వచ్చిన లావణ్య (12) నందకిషోర్ (10)చెరువులోకి దిగుతుండగా మునిగిపోతున్న సమయంలో కేకలు వేసిన చిన్నారులు అక్కడే ఉన్న లావణ్య తండ్రి మల్లేష్ చిన్నారులను రక్షించే క్రమంలో మునిగిపోయిన మల్లేష్ (36)లావణ్య నంద కిషోర్లతో కలసి చెరువు వద్దకు వచ్చిన పక్కింటి చిన్నారి నందిత (11)మృతి చెందిన వారిని గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను వెలికి తీసిన మొలకలచెరువు పోలీసులుమృతి చెందిన వారు మల్లేష్ (36), లావణ్య (12 ),నందితా (11 ), నందకిషోర్ (10) సంవత్సరాలుగా గుర్తించిన పోలీసులు మృతి దేహాలను చూసి కన్నీటి పర్యంతం అవుతున్న మృతుల కుటుంబాలు

## ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలి..
**కమిషనర్ పి నరసింహ ప్రసాద్**






(చిత్తూరు,ఏప్రిల్25,మనం న్యూస్) : నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ఖచ్చితంగా జరగాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, రవాణా, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ అంశాలపై శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరగాలన్నారు. ఇందుకోసం పక్కగా రూట్ మ్యాప్ రూపొందించి, పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వీధుల్లో ఎక్కడ చెత్త కనిపించరాదన్నారు. క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ సమర్థవంతంగా చేయడం కోసం అదనపు వాహనాలను ఏర్పాటు చేశామని, అదనపు పుష్ కార్టులు అందుబాటులోకి తెస్తామన్నారు. చెత్త సేకరణ వాహనాలు ఏ సమయంలో ఏ వీధిలోకి వస్తాయని విషయంపై.. వాహనాలు వచ్చే నిర్దేశిత సమయాన్ని సూచించేలా సూచిక బోర్డులు, సంబంధిత కార్యదర్శి, మేస్త్రీల ఫోన్ నెంబర్లతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను తడి,పొడి రూపంలో సేకరించి, అలానే వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. తడి, పొడి వ్యర్థాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర పైలెట్ ప్రాజెక్టుగా రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ



శాంతిపురం మండలం ఏప్రిల్ 26 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గము పరిధిలోని శాంతీపురం మండలములోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుటలో భాగముగా శాంతీపురం మండలములోని రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీని పైలెక్టు ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రభుత్వము ద్వారా ఎలక్ట్రికల్ ఆటో ను చెత్తసేకరణ కోసం కేటాయించడమైనదని ఎంపీడీవో తెలిపారు. దీని ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సంభందిత పనులు మరియు త్వరగా పని పూర్తి చేయుటకు వీలు కలుగుతుంది. మొదటగా ఎలక్ట్రికల్ ఆటో సేవలను రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ నందు వినియోగించి ఎలక్ట్రికల్ ఆటో ఉపయోగాలను మరియు ఎవైనా మార్పులు చేయవలసివుంటే పై అధికారులకు తెలియజేయవలసి వుంది. దీని ద్వారా అన్ని గ్రామ పంచాయాతీలకు ఎలక్ట్రికల్ ఆటో లను సరఫరా చేసి శాంతీపురం మండలములోని అన్ని గ్రామాలు పరిశుభ్రమైన గ్రామాలుగా మార్పు చెందుతాయని శాంతీపురం మండల ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్టి రవినాయక్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, స్థానిక సర్పంచు లక్ష్మీ మురుగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్ ఎస్ మణి, జయరాజు, వాజిద్, గోపి మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా ఎన్నిక



బి ఎన్ కండ్రిగ, ఏప్రిల్ 25, మనం న్యూస్, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గా ఎన్నికైన బి యన్ కండ్రిగ వైసీపీ సీనియర్ నాయకులు సాయి నాయుడు గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను...??మీరు రాజకీయాల్లో ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ,మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, బుచ్చినాయుడు కండ్రిగ మండలం నుంచి రాష్ట్ర స్థాయి పదవులని పొందడం మన మండల పార్టీ శ్రేణుల్లో సంతోషంగా ఉంది.మండల నాయకులు తో కలిసి ఎలాంటి పక్షపాతం లేకుండా పార్టీ కోసం పని చేస్తూ,జగన్ అన్న గెలుపుకు,రాజేష్ అన్న గెలుపు కోసం కృషి చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,లివైసీపీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరుపున మరొక్క మారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను..

## ఏడు గంగమ్మల ఆలయానికి బీరువా వితరణ.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన ఏడు గంగమ్మల ఆలయానికి సూరి శెట్టి గిరిజ బీరువాను బహుకరించారు. ముత్యాల కాంతమ్మ, గోపాలయ్య గార్ల జ్ఞాపకార్థం ఆమె బీరువాను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏడు గంగమ్మల ఆలయానికి అందజేశారు. ఆలయ అర్చకుల మణికంఠ చేతికి బీరువా తాళాలను అంజూరు తారక శ్రీనివాసులు అందజేశారు.

## పురుషుల్లో పుణ్య పురుషుడు డమరకనాథ్ రెడ్డి
**తిరుపతి రుయా ఆసుపత్రికే వైద్య పరికరాలను వితరణ గా అందించిన వైనం**



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26మనం న్యూస్ :చిన్నగొట్టిగల్లు మండలం చెరువుముందరపల్లికు చెందిన పుట్టారెడ్డి డమరక నాథ రెడ్డి ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై తిరుపతి రుయా ఆసుపత్రిలో చేరారు. అక్కడ వైద్య నిపుణులు పరీక్షించి ఎముకలు విరిగాయని నిర్ధారించిచారు. మరుసటి రోజు వైద్యుల బృందం శస్త్రచికిత్స చేశారు.అతి తొందరలో కోలుకొన్న, డమరకనాథ రెడ్డి, తన మనమడు పుట్టరెడ్డి 'దృవ్' పేరున ఆర్థో విభాగానికి, రోగులకు ఉపయాగపడే పరికరాలు కొనుగోలు చేసి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి వైద్యులు డమరకనాధ రెడ్డిని అభినందించారు.ఎంతోమంది రోగులకు ఉపయోగ పడే ఆధునిక వైద్య పరికరాలును ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రికి అందించడం తో పురుషుల్లోన్నే పుణ్య పురుషుడు డమరకనాద్ రెడ్డి అని పలువురు కితాబునివ్వడం విశేషం ఈ కార్యక్రమంలో డా. మధుసూదన్, డా. వెంకట్, డా. రవిశంకర్, డా. వంశీ యాదవ్, డా. వినయ్, ఇతర సిబ్బంది పాలుకొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ ర్యాలీ ఎస్. వి. వైద్య కళాశాల వైద్య విద్యార్థులు




తిరుపతి,ఏప్రిల్26,మనం న్యూస్:ఎస్వీ వైద్య కళాశాల నేషనల్ మెడికో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, డాక్టర్ రోజా రమణి సారిద్యంలో ఎస్వీ వైద్య కళాశాల యుజి, పిజి,వైద్య విద్యార్థుల చేత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని పహెల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మృతి చెందిన వారికి నివాళిగా, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఈరోజు సాయంత్రం ఎస్ వి వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వచ్ఛందంగా వైద్య విద్యార్థిని, విద్యార్థులు పారామెడికల్, విద్యార్థిని విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, తమ మద్దతును తెలియచేసారు..ఇటువంటి దాడులు ఎన్ని జరిగినా భారతదేశ ప్రజల్ని ఇంకా కలుపుతారు తప్ప విడదీయలేరు అనే సందేశం బలంగా తెలియజేస్తూ, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో భారీ బందోబస్తు

కాణిపాకం ఏప్రిల్ 26 మనం న్యూస్ శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు ఈరోజు హెూంగార్డులకు మరియు సెక్యూరిటీ గార్డులకి ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో ఆలయం నందు ప్రతిష్ట బందోబస్తు, ఆలయంలోకి విచ్చేయు భక్తులను చెకింగ్ పాయింట్లు వద్ద క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతించాలి రాత్రి సమయంలో ఎవరైనా అనుమానంగా కనపడితే పోలీసులకు తెలియజేయాలి ఆలయంలోకి ఎటువంటి బ్యాగులను అనుమతించరాదు అని దేవస్థానం ఈ.ఓ శ్రీ పెంచల కిషోర్ గారు, సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్ చే ఈనెల 28 నుంచి సంస్కార శిబిరం.. పిల్లలకు సమ్మర్ క్యాంప్

తిరుపతి, ఏప్రిల్ 26 మనం న్యూస్ : తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమం వారిచే ఈనెల 28 నుంచి మే నెల 18వ తేదీ వరకు 'సంస్కార శిబిరం- 2025' అనే వేసవి తరగతులను నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద మహరాజ్ తెలిపారు. ఈ 'సంస్కార శిబిరం' 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8.15గంటల నుంచి 12.15గంటల వరకు తరగతులు ఉంటాయని, ప్రతి రోజూ అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) అందజేయబడుతుందని, దీనికి గాను ఒకొక్కరికి రూ. 1,200/- గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు పూర్తి తెల్లటి దుస్తులు ధరించాలని అన్నారు. సంస్కార శిబిరంలో కోర్సులు 1. యోగాసనాలు, 2. ఆర్ట్స్, క్రాఫ్ట్స్, డ్రాయింగ్, 3, భజనలు, 4. సంస్కృత శ్లోకాలు, 5. శ్రీమద్ భగవద్గీత, 6. గార్లెండ్ మేకింగ్ మెథడ్స్, 7. భారత/సనాతన సంస్కృతి. 8. సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, 9. కర్రసాము, ఆర్చరీ, 10. పర్సనాలిటీ డెవలప్మెంట్ (స్వామి వివేకానంద మార్గం)లను విద్యార్థులకు బోధించనున్నట్లు తెలిపారు. మే నెల11తేఎం విద్యార్థి వ్రతం బాల బాలికలచే చేయిస్తారు. ప్రవేశం పరిమితంగానే ఉంటాయని, దీంతో ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికపై అడ్మిషన్లు ఉంటాయని చెప్పారు. ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో రెడ్ సాండర్స్ టాస్క్ ఫోర్సు డీఎస్పీ శ్రీ జీ. బాలిరెడ్డి గారు, భారతీయ విద్యాభవన్ వారి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ రాజు గారు పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు 94931 07001 లేదా 63601 50945 నెంబర్ల ద్వారా తెలుసుకోవచ్చునని వివరించారు.

## రోడ్డుపైనే మురుగు నీరు.. పట్టించుకోని అధికారులు



రామసముద్రం, ఏప్రిల్ 26 మనం న్యూస్:రోడ్డు పైనే మురుగు నీరు పట్టించుకోని అధికారులు. చెంబకూరు కాప్పల్లి పంచాయతీలకుమధ్య బండెమ్మ ఆలయం సమీపంలో బొంపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి మార్గం లో ఉన్న డ్రైనేజీ నీరు రోడ్డు పైనే వెళ్లడం ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. పలుమార్లు ప్రజా పరిపాలనాదికారి దృష్టికి తీసుకెళ్లానా ప్రయోజనం లేకపోయిందని ప్రజా నాయకులు, ప్రజలు అసహనం వెక్తం చేస్తున్నారు. సంబత అధికారులు సమస్యపై ద్రుష్టి సారించి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

## నేడే కోనో కార్పస్ పై మీడియా తో ముఖాముఖి

జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు తిరుపతి ప్రెస్ క్లబ్ లో కోనో కార్పస్ మొక్కలపై ప్రముఖ పర్యావరణ వేత్త, కోనో కార్పస్ మొక్కలపై పరిశోధనలు చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వృక్షశాస్త్ర ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కోనో కార్పస్ మొక్కలపై ప్రజలలో నెలకొని ఉన్న అపోహలను తొలగించడానికి, శాస్త్రీయ అవగాహన కల్పించడానికి, కోనో కార్పస్ మొక్కల ప్రయోజనాలను వివరించడానికి కోనో కార్పస్ ( దుబాయ్) మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. బయ్యపురెడ్డి తో పాటు ఎస్.వి యూనివర్సిటీ జియాలజీ ప్రొఫెసర్ టి.వి. కృష్ణారెడ్డి, ప్రముఖ ఆడిటర్ ఇ. ఫల్గుణ కుమార్, ఆల్ ఇండియా నేషనల్ బిసి ఫ్రంట్ కన్వీనర్ కె.యం. ఎల్. నరసింహ లు పాల్గొంటారు.

## వివాహిత ఆత్మహత్య



శాంతిపురం మండలం ఏప్రిల్ 26 మనం న్యూస్: మండల కేంద్రంలోని శివాలయం వీధిలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, రాళ్ళబూదుగూరు పోలీసులు కథం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శాంతిపురం మండలం గుంజార్లపల్లి పంచాయతీకి చెందిన టి కొత్తూరు గ్రామంలో ఉండు వాసుదేవ కుమారుడు సుబ్రహ్మణ్యం రెండు నెలల క్రితం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పవిత్ర పట్రా (26) ను వివాహం చేసుకున్నాడు. టీ కొత్తూరు గ్రామంలో అత్తా కోడలు పోసుకుపోవడంతో కాపురాన్ని మండల కేంద్రంలోని శివాలయం వీధిలో ఉన్న పోవద్దు ఇంటిలో కాపురం పెట్టాడు. సుబ్రహ్మణ్యం వృత్తిరీత్యా డ్రైవరు కావడంతో శుక్రవారం ఉదయం పనికి వెళ్ళాడు. రాత్రి పదిన్నర గంటలకు ఇంటికి వచ్చి తలుపుతట్టుగా పవిత్ర పట్రా ఎంతసేపటికి తలుపు తీరుకోవడంతో పోలీసులకు స్థానికులకు సమాచారం అందించాడు. పోలీసుల సమక్షంలో తలుపులను పగలగొట్టి చూడగా పవిత్రపత్ర ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. ఈ మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కిశోర బాలికల భద్రతే - దేశ భద్రత






**జిల్లా స్థాయి శిక్షణలో పిడి వెంకటేశ్వరి**

(చిత్తూరు, ఏప్రిల్ 25,మనం న్యూస్) : కిశోర బాలికల భద్రతే దేశ భద్రత అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరి అన్నారు. స్థానిక కలెక్టరేటు లోని డి.ఆర్.డి.ఏ. సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయిలో కిశోరవికాసం-సమ్మర్ స్పెషల్ కార్యాచరణపై మండల స్థాయి నుండి వివిధ శాఖల నుండి హాజరైన నోడల్ ఆఫీసర్లకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి డి. వెంకటేశ్వరి హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ గా జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీఓ) డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం, ఐరాల ఎంపిడిఓ ధనలక్ష్మి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిణి ఇంద్రాణి, ఆర్.బి.ఎస్.కె. జిల్లా కో-ఆర్డినేటర్ డా. గిరి, టెక్నికల్ ఎక్స్పర్ట్ (మెప్మా) వెంకటరమణ, ఐరాల సిడిపిఓ నిర్మల, డిఆర్డిఏ జ్యోతి (యాంకర్), మహిళా పోలీసు రేవతి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పిడి వెంకటేశ్వరి మాట్లాడుతూ, కిశోర బాలికల సాధికారతలో భాగంగా వేసవి సెలవుల యందు రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడిన ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేస్తూ గ్రామాలలో వారికోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడానికి ఈ రోజు మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే బాల్య వివాహాలను నివారించడానికి అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని, కిశోర బాలికల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు.

అంతేగాక కిశోరి వికాసం కార్యక్రమం బాలికల సాధికారతకు, వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. నేటి సమాజంలో తల్లిదండ్రులకు బాలికల భద్రత రోజురోజుకీ సవాలుగా మారుతోందని, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యవంతులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. నేడు చాలా వరకు అన్నీ పోటీ పరీక్షలలో బాలికలదే పైచేయిగా ఉన్నప్పటికీ, ఎంతో మంది కిశోర బాలికలు తమ కళలను నెరవేర్చుకోక ముందే బాల్య వివాహాలకు బలైపోతున్నారని, మరి కొంతమంది బాల కార్మికులుగా మారిపోతున్నారని చెప్పారు. మరొకవైపు బాలికలు ఇంటా బయట, తెలిసిన వ్యక్తుల ద్వారా లైంగిక వేదింపులకు గురై చెప్పుకోలేక తమలో తామే కుమిలిపోతున్నారన్నారు. మరికొంత మంది తెలియని తనంతో ప్రేమ పేరిట ప్రలోభాలకు గురై, నమ్మి మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. కిశోరి వికాసం లాంటి మహత్తర కార్యక్రమాన్ని అన్నీ శాఖల బాధ్యతగా తీసుకుని మన రేపటి పౌరులైన కిశోరి బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అన్నారు. ముఖ్యంగా కిశోర బాలికలను తమను తామే రక్షించుకునే విధంగా తయారు చేయడమే ఈ కార్య క్రమం యొక్క ప్రధాన లక్ష్యమని వివరించారు. ఐరాల ఎం.పి.డి.ఓ. ధనలక్ష్మీ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం వల్ల వారి మానసిక పరిస్థిత సరిగ్గా ఉండక పోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం లాంటి కారణాల చేత ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు.

ఈ సందర్భంగా జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా కిశోరి వికాసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, ఈ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు స్థాయిలో అమలు చేయడంలో వివిధ శాఖల పాత్ర గురించి, ముఖ్యంగా సమ్మర్ స్పెషల్ ప్రోగ్రామ్ మే నెల 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు నిర్వహించవలసిన ప్రణాళిక గురించి, కిశోర బాలికలతో చర్చించవలసిన అంశాల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుండి పలు మండల విద్యాధికారులు, కమ్యూనిటి హెల్త్ అధికారులు, ఏపిఎంలు, ఐసిడిఎస్ సూపర్వైసర్లు, మహిళా పోలీసులు, మహిళా శిశు సంక్షేమ అధికారులు హాజరయ్యారు.

# కాశ్మీర్ హత్యాకాండ పై న్యాయవాదుల నిరసన ర్యాలీ




రాయచోటి ఏప్రిల్ 26 మనం న్యూస్: కాశ్మీర్ లోని రహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దారుణ హత్యాకాండకు నిరసనగా రాయచోటి బార్ సోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాయచోటి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు ర్యాలీ రాయచోటి కోర్టు నుండి న్యాయవాదులు ప్రజా ప్రజాసంఘాలు న్యాయవాద గుమస్తాలు కలిసి రాయచోటి ఎమ్మార్వో కార్యాలయం పాత బస్టాండు నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయుల ఐక్యతను చాటాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు సామాన్యులు ఉగ్రవాదుల తూటాలకు బలికాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఈశ్వర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు రజక సంఘం నాయకులు రమేష్ శ్రీనివాసులు రమణ రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు రమణ న్యాయవాదులు టీవీ రమణ హ్యూమయున్ భాష రాజకుమారి చంద్రిక వరలక్ష్మి కుశనుమ,నాగాముని ఖాదర్బాషా జనార్దన్ రెడ్డి నిరంజన్ చిన్నయ్య వీరభద్ర రామాంజనేయులు సయ్యద్ బాషా హిదయత్తుల యతుల్ల అజంతుల్లా గంప సుబ్బరాయుడు వెంకటరమణమూర్తి దేవేందర్ రెడ్డి శివకుమార్ కేఈటివి రమణ న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు సుబ్బరామయ్య రాజా రామకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచనీయం






**జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**పశు వైద్యులు కేవలం జంతు వైద్యులు మాత్రమే కాదు, ప్రజారోగ్య రక్షణలో ఫ్రంట్ లైన్ వారియర్స్.**

**డిఆర్ఓ మధుసూదన్ రావు**

**ఒక దేశం యొక్క నైతిక పురోగతిని జంతువులతో ప్రవర్తించే విధానం ద్వారా అంచనా వేయవచ్చు**

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై**

రాయచోటి ఏప్రిల్ 26 మనం న్యూస్: మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచనీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారుశనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ పశు వైద్యుల సేవలను గౌరవించడం మరియు పశువుల ఆరోగ్య సంరక్షణలో వారి పాత్రను గుర్తించడానికి ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి శనివారం రోజున జరుపుకుంటున్నామన్నారు రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయము మరియు పశు పోషణ అని పేర్కొన్నారు పశు పోషణలో రైతులకు గొర్రెలు, మేకలు పందుల మాంసం కోళ్ల నుంచి గుడ్లు మాంసం ఉత్పత్తితో పెంపకందారులకు ఆదాయం లభిస్తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొన్ని కోట్ల మూగజీవాలకు పశువైద్య సిబ్బందే కొండంత అండగా నిలుస్తున్నారన్నారు పశు ఆసుపత్రుల్లో మందులు పంపిణీ చేయడంతో పాటు వాటి పునరుత్పత్తికి కృత్రిమ గర్భధారణ శస్త్రచికిత్సలు వ్యాధి నిరోధక టీకాలు సంచార వాహనాల ద్వారా పశువులకు ఇంటి వద్దే అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు మూగ జీవాలను చీదరించుకోకుండా విశిష్ట సేవలు అందిస్తున్న పశువైద్యులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు

ఈ సందర్భంగా డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ పశు వైద్యులు కేవలం జంతు వైద్యులు మాత్రమే కాదని ప్రజారోగ్య రక్షణలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని కొనియాడారు పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజారోగ్యం బాగుంటుందన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలు మరియు పశువులు కలిసి జీవించడం జరుగుతుందని పశువుల ఆరోగ్యం బాగుంటేనే గ్రామీణ ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు తనకు స్వతహాగా మూగజీవాలంటే ప్రేమ అని తనకు కూడా పశు వైద్య అంటే ఇష్టమని అయితే అనుకొని పరిస్థితులలో రెవెన్యూ శాఖ అధికారిగా పనిచేస్తున్నానన్నారు మూగజీవాలు కేవలం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మాత్రమే సేవలందించడం లేదని పోలీసు శాఖ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్నాయన్నారు

ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ మూగజీవాల సంరక్షణలో ఉన్న పశుసంవర్ధక శాఖ అధికారిగా ఉన్నందుకు మరియు వాటి సంరక్షణ మరియు పోషణలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు ఈ సంవత్సరం పశువైద్య దినోత్సవాన్ని "యానిమల్ హెల్త్ టేక్స్ ఎ టీం" అనే దీంతో జరుపుకుంటున్నామన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లుగా ఒక దేశ నైతిక అభివృద్ధి ఆ దేశ పశువుల పట్ల ప్రజలు ప్రవర్తించే విధానంపై ఆధారపడి ఉంటుందన్నారు ఏ దేశమైనా ఆర్థిక అభివృద్ధి తో పాటు నైతిక అభివృద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించబడుతుందన్నారు నైతిక అభివృద్ధి సాధించాలంటే పశువుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలనన్నారు

ఈ సందర్భంగా డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవలు అందించడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు జిల్లాలోని పలు పశువైద్యశాలలలో టాయిలెట్లు సరిగా లేవని వాటికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు

ఈ సందర్భంగా అత్తిరాల పశు వైద్యురాలు డాక్టర్ భాగ్యవతి మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక పరిస్థితులలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగైన నేపథ్యంలో మూగజీవాలు మనుషులకు అండగా నిలుస్తున్నాయని వాటికి సోకే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు

ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై మదనపల్లి రాజంపేట రాయచోటి ఉపసంచాలకులు సత్యనారాయణరావు విజయభాస్కర రావు విజయకుమార్ మరియు సహాయ సంచాలకులు జిల్లాలో పనిచేస్తున్న పశు వైద్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బావిలో పడ్డ పాడి ఆవును రక్షించిన అగ్నిమాపక సిబ్బంది





పుంగనూరు ఏప్రిల్ 26 మనం న్యూస్ : ప్రమాదవశాత్తు బావిలోపడ్డ పాడి ఆవును పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది రక్షించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు... పుంగనూరు మండలం రాంపల్లి గ్రామానికి సమీపంలోని కోల్డ్ స్టోరేజ్ పరిసర ప్రాంతాల్లో అదే గ్రామానికి చెందిన శేఖర్ రాజు పాడియావు మేతకు వెళ్ళింది అక్కడ మేత మేస్తూ పక్కనే ఉన్న బావిలోకి ప్రమాదవశాత్తు పడిపోయింది గుర్తించిన యజమాని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాడు సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చుట్టుపక్కల ఉన్న వారి సహకారంతో పాడి ఆవును సురక్షితంగా వెలుపలికి తీశారు పాడి ఆవు విలువ రూ 50 వేలు ఉంటుందని సుబ్బరాజు వివరించారు అగ్నిమాపక సిబ్బంది సుబ్రమణ్యం కేశవ ఆనందలు ఆవును రక్షించడంలో పాల్గొన్నారు.

## మృతిని సిద్దయ్య కుటుంబానికి ప్రభుత్వం అండదండగా ఉంటుంది

### సిద్దయ్య అంత్యక్రియల ఖర్చుకు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

### రైతులందరూ అప్రమత్తంగా ఉండాలంటూ వెల్లడి

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ పరిధిలోని దాసరిగూడం కి చెందిన సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందడం బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ . శనివారం జరిగిన సిద్దయ్య అంత్యక్రియలఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను స్థానిక నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సిద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. శేషాచల అటవీ ప్రాంతంలోని రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని.... ఏనుగుల సంచారం ఉంటే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇలాంటి విషయాలలో అటవీశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, త్వరితగతిన స్పందించాలని ఆయన వారిని ఆదేశించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 26 : ఫోటో లో కనబడు గుర్తు తెలియని మగ వ్యక్తీ , వయస్సు 35- 40 సంవత్సరాల మధ్య ఉంటుంది, ఎత్తు 5 అడుగుల 5 అంగుళాల కలిగి ఉండి, మరే పల్లి గ్రామానికి సమీపమున గల అడవి ప్రాంతం లో చెట్టుకు తన పింక్ కలర్ షర్ట్ తో ఉరి వేసుకొని చనిపోయినాడు. మృతుడు ఎడమ చేతిపై తులసి తెలుగులో ఒక పచ్చబొట్టు, %వాఎxూా% అని ఇంగ్లీష్ లో ఒక పచ్చబొట్టు కలదు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిసిన యెడల క్రింది నెంబర్లకు తెలియజేయగలరు.

## జి ఎం పి సభ్యుల ఆధ్వర్యంలో ర్యాలీ.




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్:జమ్ము కాశ్మీర్‌లోని పహల్గమ్‌లో పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని శ్రీకాళహస్తి డివిజన్ జిఎంపి సభ్యులు అన్నారు.శనివారం జి.ఎం.పి సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సమూలంగా నిర్మూలించాలని నినాదాలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పెనుముప్పుగా మారిన తీవ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. పాకిస్థానీలు ఇండియాలో ఎక్కడా ఉండకుండా వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. దానిని ప్రపంచ దేశాలు కూడా అమలు చేసి ఉగ్రవాద నిర్మూలనకు భారత దేశానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిఎంపి సభ్యులు ఏడుకొండలు, శివశంకర్, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలాజీ, వీరయ్య, రాంబాబు, జ్ఞానమ్మ, మాల్యాద్రి ,చంద్రశేఖర్, భాష, ఏస్లీ మండల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన న్యాయవాదులు.



సత్యవేడు, ఏప్రిల్ 26,మనం న్యూస్. సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక న్యాయవాదులు సన్మానించారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో స్థానిక న్యాయవాదులు గోపీనాథ్,లోకేష్,కొత్తమారికుప్పంసర్పంచ్ శ్రీరాములు రెడ్డి తదితరులు ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సలీం భాష,సహాయక కార్యదర్శి అనిల్ కుమార్ ను ఘనంగా సాలువ కప్పి సన్మానించారు.

## భారతీయుల పైన జరిగిన ఉగ్రదాడికి నిరసన




రామసముద్రం ఏప్రిల్ 24 మనం న్యూస్: భారతీయుల పైన పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా చెంబకూరలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీ కేంద్రంలో భారతీయుల పైన జరిగిన ఉగ్రదాడి పైన నిరసనగా ప్రజలు కొవ్వొత్తుల వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. భారతీయుల పైన జరిగిన అఘాయిత్యానికి ప్రతీకార చర్యలు తప్పవని, కబడ్దార్ పాకిస్థాన్, డౌన్ డౌన్ పాకిస్తానని నినాదలు చేస్తూ పురావీధుల్లో కొవ్వొత్తులుర్యాలీ నిర్వహించారు.

## మునీంద్రబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన బృందమ్మ.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునీంద్ర బాబు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను బొజ్జల బృందమ్మ పరామర్శించి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని బొజ్జల బృందమ్మ ఓదార్పునిచ్చారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు చెంచమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వృత్తి విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి



ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు లో వేసవిలో జరుగుతున్న తరగతులను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వృత్తి విద్యాధికారి (డిఈవిఓ) సత్యనారాయణ రెడ్డి, ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య , తరగతులను పరిశీలించడం జరిగినది. కళాశాల ఆవరణమంతా పరిశీలించి కళాశాల యొక్క స్థితిగతులను ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకోవడం జరిగినది. కళాశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్లులు, కళాశాల స్టాఫ్ యొక్క వివరాలు అధ్యాపకులతో మీటింగు చర్చించడం జరిగినది, ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ హబీబుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పాలి రాజారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పూర్వ విద్యార్థుల సమావేశం




రైల్వేకోడూరు ఏప్రిల్ 26 రైల్వేకోడూరు మండలం కే బుడుగుంటపల్లిలో ఉంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది సురేష్ మాట్లాడుతూ..కళాశాల అభివృద్ధికి తమ సంఘం ఎప్పుడు ముందు ఉంటుందని భవిష్యత్లో ఏబాధ్యత ఇచ్చిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరరావు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుజ్జుల రమణయ్య ఎంపిక






భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభ కదిరి పట్టణంలో ఠాగూర్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల రమణయ్య మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి బిజెపి దేశ ప్రజలను అనునిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్న కానీ ప్రజా సమస్యలను పక్కనపెట్టి దేశంలోని నియంత పాలనను సాగిస్తుంది. ఇలాంటి పరిస్థితులన్నిటిని దేశ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో సోషలిజమే అంతిమ లక్ష్యమని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభ జరుపుకుంది, పార్టీ రానున్న రోజుల్లో ఫాసిస్టు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, పెట్టుబడి దారి దోపిడికి వ్యతిరేకంగా మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కదిరిలో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చినటువంటి జాతీయ కార్యదర్శి బెరన్ డేకా కి రాష్ట్ర కార్యదర్శి ఆర్. సతీష్ కి రాష్ట్ర కమిటీ సభ్యులకు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ తరఫున విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాను. రాబోవురోజుల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని వారు తెలిపారు.

## జీవో ఎమ్మెస్ 30పై ప్రజలకు అవగాహన కల్పించండి తహశీల్దార్ మహబూబ్ చాంద్



రైల్వేకోడూరు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహబూబ్ చాంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎమ్మెస్ 30పై ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ మహబూబ్ చాంద్ వీఆర్వోలను ఆదేశించారు. 2019 సంవత్సరానికి ముందు ప్రభుత్వ స్థలాలలో పట్టా లేకుండా నిర్మించుకున్న గృహాల క్రమబద్ధీకరణ కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆమె తెలిపారు. అర్హులైన వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 12 కోట్ల రూపాయల చీటింగ్ చేసిన పాపిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

### బాధితులు టేకురు జగదీశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి




తాను నెలకొల్పిన సంస్థలో పెట్టుబడులు పెట్టండి అధిక లాభాలు వస్తాయని ఆశలు రేపి పేద ప్రజల కడుపు గొట్టి సుమారు12 కోట్లరూపాయలు పాపిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కుటుం బ సభ్యులు దండుకున్నారని టేకూరు జగదీశ్వర్ రెడ్డి, చేకూరు రాజేశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి లు వాపోయారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కడపకు చెందిన పాపి రెడ్డి సోమ శేఖర్ రెడ్డి చేతిలో 35 కుటుంబాలు మోసపోయాయి.ఇచ్చిన డబ్బును తిరిగి అడిగితే బెదిరిస్తు న్నారని బాధితులు లబోదిబోమంటున్నారు.మంత్రి నారా లోకేష్, హోం మంత్రి అనిత తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.పెట్టుబడి పెట్టిన వారిలో టేకురు జగదీ శ్వర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకొగా మరొకరి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్నార న్నారు.తమకు న్యాయం జరగకపో తే ఆత్మహ్యతే గతి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆన్లైన్ ట్రేడింగ్ తో మోసం చేసిన పాపిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పై అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, చైతన్య, మల్లికార్జునరెడ్డి, వెంకట సాయి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను ఏ టి ఎస్ కు అందజేసిన వినాయక ఆలయ కమిటీ.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్. మంచినీళ్ళగుంట శ్రీశ్రీశ్రీ సిద్ధివినాయక, శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కి అందజేశారు.శనివారం ఆయన స్వగృహం లో ఆహ్వానం పలికారు.

## మిట్టపల్లి మహాభారతంలో అంగరంగ వైభవంగా నేడే అర్జునుని తపస్సు కార్యక్రమం.




బంగారుపాళ్యం ఏప్రిల్ 26. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారి దేవాలయం లో ఆదివారం అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతున్నది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు అర్జునుని తపస్సు నిర్వహించబడునని ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా గుండ్ల కట్టమంచి,నల్ల సిద్ధనపల్లి, మహాసముద్రం, కొత్త గొల్లపల్లి, కుమ్మరపల్లి, మోర్థానపల్లి గ్రామాల వారు కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నారు.ఈ మహాభారతానికి హరికథ గాన కోకిల, నాట్య మయూరి నవరసాభినయ హరికథ కురాలు అయిన గీతాంజలి ప్రతిరోజు రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హరికథ భక్తులకు ఇంపుగా చెప్పబడుచున్నది.ఇదే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు అర్జునుని తపస్సు నిర్వహించబడునని చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అర్జునుని తపస్సు తిలకించాలని ఆలయ కమిటీ కోరారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి, రామయ్య టిడిపి యువ నాయకుడు హరి, సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్,సురేంద్ర నాయుడు, పెరుమాళ్, టి. మోహన్,భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి,కన్నయ్య యాదవ్,నాగరాజు మందడి, గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన నున్నారు.

## చలివేంద్ర ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్...



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 27 (మనం న్యూస్).. ఎస్ఆర్ పురం మండల కేంద్రం వద్ద జనసేన పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన చలివేంద్ర కార్యక్రమాన్ని పుల్లూరు సర్పంచ్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ చేతుల మీదుగా చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఆయన మాట్లాడుతూ ఈ వ్యాసవికాలంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన అవసరానికి బయట రావాలని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, పుల్లూరు సర్పంచ్ పవన్,మండల అధ్యక్షులు చిరంజీవి ఎస్ ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు కంజేరి చందు,చార్లెస్, మధు,హిమాచలపతి రెడ్డి, ధనుంజయ నాయుడు, ఓటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం

శ్రీ స్వామివారిని దేవస్థానం నందు ఈరోజు సాయంత్రం కళానివేదన లో భాగంగా ఆలయ పుష్కరి నందు బెంగళూరుకు చెందిన వైష్ణవి నాట్యశాల బృందం, మరియు త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ జగ్గయ్యపేట వారి బృందం కళాకారులు భరతనాట్యం మరియు కూచిపూడి, సాయంత్రం ఆహ్లాద వాతావరణంలో ప్రదర్శించడం జరిగింది, ఈ కార్యక్రమమునకు దేవస్థానం ఏఈఓ రవీంద్రబాబు గారు, విచ్చేసి కళాకారులను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, ఇన్చార్జి సంతానం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్పు



కలికిరి ఏప్రిల్ 26 మనం న్యూస్ : కలికిరి మండలంలోని గుట్టపాళెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల మరియు మర్రికుంటపల్లి గ్రామం యల్లంపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాల లను ఉన్నత పాఠశాలుగా మారుస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎంఈవో కరీముల్లా తెలిపారు. స్థానిక విద్యార్థులు వారి తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలుగా మార్చింది తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కు ధరఖాస్తులు చేసుకోండి.

### ఎంఈవో ఎస్ కరీముల్లా

కలికిరి ఏప్రిల్ 26 మనం న్యూస్ :ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో కరీముల్లా తెలిపారు. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి లో ఉచిత ప్రవేశం కొరకు 25 శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అనాధ పిల్లలు, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, దివ్యాంగుల పిల్లలు, అర్హులని పేర్కొన్నారు. సమీప సచివాలయాలలో మరియు మీ సేవ కేంద్రాల లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.